బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో 15 రోజుల వ్యవధిలో బహిరంగ మద్యపానంపై మొత్తం 1064 మంది పై కేసుల నమోదు చేసినట్లు ఎస్పి హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ, మున్సిప్ శాఖల సమన్వయంతో ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించి మద్యం సేవించేందుకు వీలులేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిన తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్ట వ్యతిరేకమని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 15 రోజుల వ్యవధిలో జిల్లా వ్యాప్తంగా 1064 మంది పై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కడప సబ్ డివిజన్ పరిధిలో 155 మంది పై కేసులు, మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో 311 మంది పై కేసులు, ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో 232 మంది పై కేసులు, పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో 182 మందిపై కేసులు, జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో 184 మంది పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

చేదెక్కిన చీనీ

- గణనీయంగా పడిపోయిన ధరలు
- గత ఏడాది టన్ను రూ . 30-35 వేలు
- ప్రస్తుతం టన్ను రూ .20-21 వేలకు మించడం లేదు
- తెగుళ్లతో చనిపోతున్న చెట్లు
- కొనుగోలుకు ఆసక్తి చూపని వ్యాపారులు
- తగ్గిన ఎగుమతులు-ఆదుకోని ప్రభుత్వం
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-సింహాద్రిపురం

మార్కెట్‌లో చీనీ ధరలు గణనీయంగా పడిపోయాయి. దీంతో రైతులకు నష్టాల మిగలడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. చీనీ రైతులను ఆదుకోవడంతో ప్రభుత్వమూ విఫలమైందనే చెప్పాలి. ప్రతి సంవత్సరమూ వరలక్ష్మీ వ్రతం పండుగ నాటికి చీనీ ధరలు ఆశాజనకంగా ఉండేవి. ఈసారి మాత్రం ధరలు అమాంతంగా తగ్గిపోవడంతోౖతులు కుదేలు అవుతున్నారు. పులివెందుల నియోజ కవర్గం లోని సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, పులివెందుల మండ లాలలో విస్తా రంగా చీనీ సాగవుతోంది. ఈ ప్రాంతంలో పండే కాయలు మంచి నాణ్యతతో పాటు అధిక రోజులు నిల్వ ఉండే అవకాశం ఉంది. నియో జకవర్గం వ్యాప్తంగా దాదాపు 16 వేల హెక్టార్లలో పంట సాగులో ఉంది. ప్రతి ఏడాదీ సీజన్ కాపు సంబంధించి దాదాపు 20 నుంచి 25 వేల టన్నుల చీనీ కాయలను బెంగ ళూరు, హైదరాబాద్, నాగపూర్, ఢిల్లీ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

ఎగుమతికి కాయలను సిద్ధం చేస్తున్న రైతు

గణనీయంగా పడిపోయిన ధరలు..

ఈ సంవత్సరం చీనీ ధరలు గణనీయంగా పడిపోవడంతో రైతులు ఆందళోన చెందుతున్నారు. ముఖ్యంగా ఒకవైపు తీవ్ర తెగులతో చెట్లు చనిపోతున్నాయి. వీటిని సంరక్షించుకోవడానికి వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి క్రిమి సంహారక మందులు పిచికారి చేస్తున్నా ఆశించిన స్థాయిలో ఫలితం లభించడం లేదు. రైతులు ఆరుగాలం శ్రమించి కన్న బిడ్డల పెంచిన చీని చెట్లపై వారికి నమ్మకం పోతోంది. ఆదాయం రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండు నెలలుగా రూ.20 వేలు దాటని చీనీ ధరలు..

ప్రతి ఏడాది వరలక్ష్మీ వ్రతం పండుగ సమయంలో తోటల వద్ద వ్యాపారులు టన్ను రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేసేవారు. రెండు నెలలుగా చీనీ కాయలు పులివెందుల, అనంతపురం మార్కెట్లలో టన్ను రూ. 20 వేలకు మించి దాటడం లేదు. తోటల వద్ద 2.5 టన్నుల సూటుతో ప్రస్తుతం రూ. 22 వేల నుంచి 25 వేల లోపు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. పులివెందుల, అనంతపురం మార్కెట్లలో సైతం మంచి నాణ్యత కలిగిన కాయలు టన్ను రూ. 20 వేల నుంచి రూ. 21 వేలు ధరలు పలుకుతున్నాయి. ఈ మార్కెట్లలో సైతం వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను పెంచడం లేదని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయంలో పులివెందులలో మార్కెట్ ఏర్పాటు చేసి నప్పటికీ వ్యాపారులు మాత్రం లోకల్ వారే ఉన్నారు. దీని కారణంగా ధరలు పెరగడం లేదని రైతులు చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం అయినా పులివెందుల మార్కెట్‌కు ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి చీనీ కాయలను ఎగుమతి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం టన్నుకు రూ. 50 వేల మద్దతు ధర ఉండేలా చూడాలని రైతు సంఘాల నాయకులు, రైతు లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదేవిధంగా చీనీ కాయలపై శాస్త్రవేత్తలు పరిశోధన నిర్వహించి జ్యూస్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతులు చెబుతున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ సంవత్సరం చీనీ ధరలు అమాంతంగా తగ్గిపోయాయి. అదేవిధంగా చెట్లకు సైతం తెగులు అధికం కావడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఇతర ప్రాంతాల వ్యాపారులు కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వమే మద్దతు ధర కల్పించిఆదుకోవాలి. **-అనిల్ రెడ్డి, చీనీ రైతు, బలపనూరు.**

జ్యూస్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం క్షేత్రస్థాయిలో బత్తాయి జ్యూస్ తయారీ కోసం పరిశోధన నిర్వహించి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలి. దీని ఆధారంగా రైతులు విస్తారంగా పంటలు సాగు చేయవచ్చు. అదేవిధంగా చీనీ కాయలకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించి ఆమేరకు రైతుల వద్ద ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

- అరవిందనాథరెడ్డి, రైతు సంఘం నాయకులు, సింహాద్రిపురం.

ప్రతి ప్రాజెక్టునూ నింపుతాం

82 టిఎంసిలను నిల్వ చేస్తాం
లీకేజీల నివారణపై దృష్టి పెడతాం
ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ఉమ్మడి జిల్లాలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టును నింపుతాం. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో పూర్తిస్థాయిలో 82 టిఎంసిలను నిల్వ చేస్తాం. ప్రాజెక్టుల లీకేజీల నివారణకు పెద్దపీట వేస్తాం. సాగునీటి ప్రాజెక్టు నిపుణుల సలహాల మేరకు లీకేజీల నివారణ పనులు చేపడతాం. ఉమ్మడి జిల్లాల్లోని చిన్న, మధ్యతరహా, భారీ సాగు నీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టడం వల్ల కలిగే ప్రయో జనాలపై దృష్టి సారించాం. ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దదైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని పేర్కొంటున్న ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డితో ముఖాముఖి...

ప్రజాశక్తి - కడపప్రతినిధి

ముఖా ముఖి..

సాగునీటి ప్రాజెక్టుల నీటినిల్వలపై మాట్లాడండి?

జిల్లాలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టునూ పూర్తిస్థాయిలో నిల్వ చేయడం ధ్యేయంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజలాలను ముందుగానే విడుదల చేసింది. దీంతో జిల్లాలోని ఆయకట్టుకు సకాలంలో నీరం దించే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల వివరాలు?

ఉమ్మడి జిల్లా పరిధిలో 14 చిన్న, మధ్య, భారీ సాగు నీటి ప్రాజెక్టులు న్నాయి. ఇందులో ఒకటి భారీ, ఐదు మధ్య తరహా ప్రాజెక్టులు ఉన్నాయి. గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాలెం, మైల వరం, సిబిఆర్, ఎగువ సగిలేరు, దిగువసగిలేరు, బుగ్గవంక, బ్రహ్మం సాగర్, ఎస్ఆర్-1, ఎస్ఆర్-2, వెలిగల్లు, అన్నమయ్య ప్రాజెక్టులు ఉన్నాయి.

ప్రాజెక్టుల నీటి నిల్వ పరిమాణమెంత?

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు 82 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. జిఎన్ఎస్ఎస్ పరిధిలో 61 టిఎంసిలు, తెలుగుగంగ పరిధిలో 21 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వాయర్లలో 15 టిఎంసిలు మాత్రమే నిల్వ ఉన్నాయి.

అదనపు ఆయకట్టు వివరాలు తెలపండి?

ఉమ్మడి జిల్లాలో సుమారు ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టు సాగయోగ్యమైనది. రాష్ట్రప్రభుత్వం తక్కువ సమయంలో అదనపు ఆయక ట్టుకు నీరందించడంపై దృష్టి సారించింది. ఇందులోభాగంగా 2024 డిసె ంబర్ నాటికి జిఎన్ఎస్ఎస్ పరిధిలోని సర్వరాయసాగర్, వామికొండ ప్రాజెక్టుల పరిధిలోని 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించే దిశగా దృష్టి సారించింది.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో ఫేజ్-2లోని ప్యాకేజీ-1, ప్యాకేజీ -2, ప్యాకేజీ-3 పరిధిలోని గండికోట, సర్వరాయసాగర్, వామికొండ తదితర రిజర్వాయర్ల పరిధిలో భూసేకరణ ప్రక్రియ నడుస్తోంది. 372 కిలోమీటర్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.400 కోట్ల వ్యయంతో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని టెయిలెండ్ వరకు నీటిని అందించే అవకాశం ఉంది.

అదనపు ఆయకట్టు గురించి మాట్లాడండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.200 నుంచి రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అం దిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. మిగిలిన తెలుగుంగ ప్రాజెక్టుల పరిధిలో అదనపు ఆయకట్టు అందు బాటులోకి వచ్చే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.25 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు పిబిసి, మైలవరం, 350 కి.మీ, జికెఎల్ఐ కింద 70 కి.మీ మేర చిన్న కాలువలు, పంట కాలువలను పూర్తి చేయడం ద్వారా 30 వేల ఎకరాలకు, పిబిసి కింద 55,500 ఎకరాలకు గానూ 40 వేల ఎకరాలకు, జూన్ నాటికి మిగిలిన ఆయ కట్టుకు నీరందిస్తాం.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టాం. లీకేజీ పనులకు సంబంధించి రూ.12.10 కోట్లు, వామికొండ కింద రూ.8 కోట్ల వ్యయంతో కూడిన పనులు ప్రారంభించడమైంది. ప్రతిపాదనలు పంపించడమైంది. డిసెంబర్ నాటికి రిజర్వాయర్ కట్ట కింది భాగంలో నీటి లీకేజీని అరి కట్టడానికి అత్యాధునిక సాంకేతికతో గ్రౌటింగ్ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాం.

మైక్రో ఇరిగేషన్ తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికె ఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఏ సంబంధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదేమై నప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చాం.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి- ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. రూ.250 కోట్ల మేర పనులు పూర్తి చేశాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నిం పాల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారి పల్లి చెరువును నీటిని సరఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవకాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తి పోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.ఎనిమిది వేల కోట్లతో పనుల్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పను లతోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది. ఈలెక్కన ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

పిల్లల ఇష్టాలను తల్లిదండ్రులు గుర్తించాలి : జెసి

ప్రజాశక్తి- కడప అర్బన్

పిల్లలకు ఏది ఇష్టమైతే దానిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ అన్నారు. ఆదివారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా కడప బాలోత్సవం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ మృత్యుంజయ రావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెసి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల సందర్భంగా కడప బాలోత్సవం నిర్వహించడం చాలా సంతోషకరమని చెప్పారు. పిల్లలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 200 సంవత్సరాలుగా బ్రిటిష్ వారు మనల్ని పాలించారని, వారి నుంచి మన స్వాతంత్రోద్యమ నాయకులు విముక్తి కల్పించడానికి ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పుడు మనల్ని మనమే పరిపాలించు కుంటున్నామని చెప్పారు. ప్రతి పిల్లవానికి ప్రాథమిక హక్కులను అంబేద్కర్ సారథ్యంలో రచించిన రాజ్యాంగం అందజేసిందని తెలిపారు. ఆ ప్రాథమిక హక్కులను అందరూ అనుభవిస్తూనే విధులను కూడా నిర్వహించాలన్నారు. ఆరోగ్యమైన జీవితం అనుభవించే హక్కు మనకుందని పేర్కొన్నారు. మనం ఏం చేయాలని నిర్ణయించుకుంటామో దానిని మన కెరీర్‌గా మలుచుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు కావాల్సివి అన్నీ అందించాలని తెలిపారు. పిల్లలు కలలు కంటూ ఆ కలలను సార్థకం చేసుకునే దానికి కృషి చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ మాట్లాడుతూ వేసవిలో కడప బాలోత్సవం వారు డ్రాయింగ్, పాటలు నేర్పించే దానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు మామూలు చదువుతోపాటు కరికులమ్ యాక్టివిటీస్‌ను కచ్చితంగా కలిగి ఉంటే వారికి మనో ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. ఆటలు, పాటలు, డ్రాయింగ్, చిత్రలేఖనం లాంటివి పిల్లలకు ఉత్సాహాన్ని ఇచ్చి వారి చదువుకు మరింత తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి, ఎస్ వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి, కడప బాలోత్సవ కమిటీ సభ్యులు రాజశేఖర్ రాహుల్, సునీత, సరస్వతి, మధుసూదన్, ఉషా తులసి, శివరాం, వెంకటేశ్వర్లు, సమీర్,జడ్జిలు పాల్గొన్నారు.

సర్టిఫికెట్, మెమోంటోను అందజేస్తున్న జెసి ఆదితి సింగ్

ఉర్దూ విద్యార్థినుల ప్రభంజనం

కడప బాలోత్సవంలో నగరపాలక బుచ్చర్ స్ట్రీట్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ , డిఇఒ అనురాధ, కడప ఎంఇఒ డి.గంగి రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఆదివారం ఉదయం ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో కడప బాలోత్సవం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వక్తృత్వ, వ్యాసరచన , ఫ్యాన్సి డ్రెస్ పోటీలలో బుచ్చర్ స్ట్రీట్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు హలీమ, ఆయేషా, రూహి, రోష్ని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో కడప బాలోత్సవం నిర్వాహకులు మృత్యుంజయ రావు, రాజశేఖర్ రాహుల్, సునీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముహమ్మద్ దావూద్, బేపారి ఫకృద్దిన్ విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

నేటి యువతకు స్ఫూర్తి 'నాగిరెడ్డి' రచనలు

- సినీ నిర్మాత కె.బాబురెడ్డి

ప్రజాశక్తి -కడప అర్బన్

ఎం.సి. నాగిరెడ్డి రచించిన 'శతక మధురిమలు', 'బంధాలు-బాధ్యతలు 'పుస్తకాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రముఖ సినీ నిర్మాత కె.బాబు రెడ్డి అన్నారు. కడప సర్వేపల్లి రాధాకృష్ణ నగర్‌లో ఉన్న రామకృష్ణ వానప్రస్తాశ్రమంలో ఆదివారం 'శతక మధురిమలు', 'బంధాలు - బాధ్యతలు' రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా,ఆవిష్కర్తగా విచ్చేసిన బాబురెడ్డి మాట్లాడుతూ నేటి సమాజం పట్ల, గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల యువతకు ఉండాల్సిన బాధ్యతలు రచయిత గుర్తు చేశారని అన్నారు. సభాధ్యక్షులుగా ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు మర్యాద, గౌరవం, ఓర్పు, సహనం, దాతృత్వం, దైవభక్తి, దేశభక్తి మొదలైన గుణాలు చిన్నప్పటి నుంచి అలవాటు చేయాలని రచయిత చెప్పడం శుభ పరిణామం అన్నారు. డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి 'శతక మధురిమలు' పరిచయం చేస్తూ వేమన, సుమతి, కుమార, భాస్కర, నరసింహ శతకాల్లోని ముఖ్యమైన పద్యాలను ఏర్చి కూర్చి వాటికి వ్యాఖ్యానం రాసి విద్యార్థులకు అందివ్వడం సంతోషమన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి 'బంధాలు -బాధ్యతలు' పరిచయం చేస్తూ తల్లిదండ్రుల సమయస్ఫూర్తి, ప్రేమలు, పెళ్లిళ్లు, ఉద్యోగ నిర్వహణ మొదలైన అంశాలను రచయిత చక్కగా వివరించారు. ఆత్మీయ అతిథులు జి. సుబ్బిరెడ్డి, బి.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఒక విశ్రాంతి ఉపాధ్యాయుడు తన వంతు బాధ్యతగా నేటి సమాజానికి అవసరమయ్యే విధంగా రచనలు చేశారన్నారు. కె.వి.రమణారెడ్డి, రామలింగం, పాపిరెడ్డి రచయిత కృషిని కొనియాడారు. డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి సభ నిర్వహణ చేశారు. కార్యక్రమంలో రచయిత నాగిరెడ్డి, లక్ష్మీనరసమ్మ దంపతులను సాహితీ మిత్రులు, ఆత్మీయులు, బంధువులు ఘనంగా సన్మానించారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

17 మంది ఎస్ఐలు బదిలీ

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 17 మంది ఎస్ఐలను కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ ప్రవీణ్ బదిలీ చేశారు. శ్రీకాంత్ బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు, మల్లికార్జునరెడ్డి స్పెషల్ బ్రాంచ్‌కు, లక్ష్మీనారాయణ తలమంచి పట్టణం పిఎస్‌కు, వెంకట సురేష్ ప్రొద్దుటూరు రూరల్‌కు, డి.సునీల్ కుమార్ రెడ్డి సైబర్ క్రైమ్‌కు, పి. హైమావతి స్పెషల్ బ్రాంచ్‌కు, ఇ.వెంకటయ్య ఫ్యాక్షన్ జోన్‌కు బదిలీ అయ్యారు. బి ప్రదీప్ కుమార్ డిటి ర్‌బి కడపకు, ఎం శ్రీధర్ బాబు డిటిసి కడపకు, పి.ఎస్.రాజ్ కుమార్ ఆర్ఎస్ఏ ఎస్‌టిఎఫ్ కడపకు, బి.ప్రకాష్ రావు సిసిఎస్ఎ కడపకు, పి.నారాయణ సిసిఎస్ఎ కడపకు, యం.వి.సుబ్బన్న డి.ఎస్.బి కడపకు, కె.శాంతమ్మ ఎహెచ్‌టియు కడపకు, ఎస్.అనసూయ పి సి ఆర్ కడపకు, వి.లక్ష్మీదేవి ఫ్యాక్షన్ జోన్ కడపకు, సి.ద్వారక ఫ్యాక్షన్ జోన్ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు.

కాశినాయన ఎస్ఐగా హనుమంతు

ప్రజాశక్తి-కాశినాయన

మండలానికి ఎస్ఐగా పి.హనుమంతు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు ఈయన జమ్మలమడుగు నియోజకవర్గంతలవంచి పట్నం స్టేషన్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిఘా ఉంచుతామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కమలమ్మకు పితృవియోగం

ప్రజాశక్తి-కలసపాడు : మాజీ ఎమ్మెల్యే కమలమ్మ తండ్రి పి.జె. క్రిష్టఫర్ (96) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తన స్వగృహంలో శనివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కుమారుడు సుధీర్, పెద్ద కుమార్తె, మాజీ ఎమ్మెల్యే పి.ఎం. కమలమ్మ తీవ్ర మనస్థాపానికిగురయ్యారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమానికి అనేకమంది రాజకీయ నాయకులు, ఉపాధ్యా యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు హాజరై నివాళులర్పించారు.



పి.జె. క్రిష్టఫర్

రక్తదాన స్ఫూర్తి ప్రదాత చిరంజీవి

ప్రజాశక్తి -కడప అర్బన్

రక్తదాన స్ఫూర్తి ప్రదాత మెగాస్టార్ చిరంజీవి అని కడప జనసేన పార్టీ నాయకులు తుంగ రమణయ్య పేర్కొన్నారు. ఆదివారం పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తుంగ రమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రక్త కొరత తీవ్రంగా ఉన్న సమయంలో మంచి ఆలోచనతో అభిమానులను సేవా మార్గం వైపు నడిపించేలా చిరంజీవి చేసిన మంచి ఆలోచనే బ్లడ్ బ్యాంక్ అన్నారు. రక్త కొరతను అధిగమించి అనేక మందికి ప్రాణవాయువు అందించిన ఘనత చిరంజీవి సొంతమని తెలిపారు. సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి అనేక మందికి స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు పంద్రా రంజిత్ కుమార్, వారి బృందాన్ని కోరారు. కార్యక్రమంలో రాజగోపాల్, గురు శేఖర్, గజ్జల సాయి, రామ్ సిద్దు, లక్కీరామ్, తిరుమల శెట్టి సిద్ధార్థ, అతికారి నాగేంద్ర, బాలు నాయక్, పసల హరి, సుధాకర్, విగ్నేష్, సుధీర్ నాయక్, మనోహర్, తరుణ్, ఓబులేష్ , రక్తదాతలు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న చిరంజీవి అభిమానులు

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - బద్వేలు

కలకత్తాలో ఆర్‌జి కర్ఆస్పత్రి జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా బద్వేల్ పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా వైద్యులు రోడ్డుపైన నిరసన తెలియజేయాల్సిన దుస్థితిలోకి నెట్టబడ్డారని విమర్శించారు. నిరంతరం సమాజానికి సేవ చేసే వైద్యులకే రక్షణే లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి సంఘటనలను ఖండించాల్సిఅవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, నిందితులను వెంటనే గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గమైన సంఘటనలు జరగకుండా నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు పట్టణ కో కన్వీనర్ పి.సి.కొండయ్య, యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, డివైఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ కుమార్, ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్, బాల గురయ్య, రమణారెడ్డి, ఇమ్మానేలు సురేష్, మహిళా కో కన్వీనర్ నాగలక్ష్మి, ఫాతిమా, ఐద్వా నాయకులు అనంతమ్మ, మోక్షమ్మ ,ఖైరున్ బి, మస్తాన్ బి, గంప లచ్చుమ్మ, లక్ష్మీదేవి, సంపూర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

క్యాండిల్స్‌తో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - కడప

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టుపై ఇన్నింగ్స్ 97 పరుగుల తేడాతో కృష్ణా జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్ లో నెల్లూరు జట్టు 109 పరుగులు చేసింది. 5 వికెట్లను నష్టానికి 221 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 73.5 ఓవర్లలో 340 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని టి. వరుణ్ సాత్విక్ 136 పరుగులు (సెంచరీ) చేశాడు. రాజేష్ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించి 148 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. నెల్లూరు ఎస్. ఎస్. హమీద్ 5 వికెట్లు తీసుకున్నాడు. ఎన్. లోకేష్ రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు 29.3 ఓవర్లలో 134 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఓటమి చెంది. ఆ జట్టులోని ఎస్. ఎస్. హమీద్ 31, మన్విత్ రెడ్డి 22 పరుగులు చేశారు. కృష్ణా జట్టులోని బి.గీత్ 5 వికెట్లు తీసుకున్నాడు. యశ్వంత్ 3 వికెట్లు తీసుకున్నాడు. వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో పరం వీర్ సింగ్ సెంచరీ చేయడంతో విశాఖపట్నం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. ఒక వికెట్ నష్టానికి 72 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 103.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 394 పరుగులు చేసింది. ఆ జట్టులోని పరం వీర్ సింగ్ 153 పరుగులు (సెంచరీ) చేసి నాటౌట్ గా నిలిచాడు. కే. ఏ. ఎస్. ప్రసాద్ 83 నాట్ అవుట్, ఈశ్వర్ రిత్విక్ 70, యువన్ 80 పరుగులు చేశారు. కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 356 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 79 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 86.0 ఓవర్లలో 356 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని థామస్ రామ్ కుమార్ 122 పరుగులు (సెంచరీ) చేశాడు. సుశాంత్ 53 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని బాలాజీ 4, సాయి హర్షిత్ రెడ్డి 4 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 13.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 49 పరుగులు చేసింది.

విద్యార్థులను అభినందిస్తున్న బాలికల పాఠశాల ఉపాధ్యాయులు

ఫ్యాన్సీడ్రెస్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - వేంపల్లె

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేంపల్లె ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు చెరుకూరి శ్రీనివాసులు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఏకపాత్రాభినయం ప్రదర్శనలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. కుమారి దేవిక, వేద శ్రావ్య అనే ఇరువురు విద్యార్థులు మొదటి బహుమతి సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు ఏకపాత్రాభినయం పోటీల్లో ప్రతిభ చూపడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రతిభ చూపడంతో ఎంపిడిఒ సంపతి దివిజా బహుమతులు అందజేశారన్నారు.

గౌతమి మహిళా కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బంగి బాలసుబ్బన్న

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగ అధిపతిగా విధులు నిర్వహిస్తున్న బంగి బాలసుబ్బన్నకు డెహ్రాడూన్‌లోని డెహ్రాడూన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ మేరకు గౌతమి కళాశాల డైరెక్టర్స్ సి.నాగూర్, బి.రవీంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగి బాలసుబ్బన్న 'డిజైన్ అండ్ ఫర్ ఫార్మారెన్సు అనాలసిస్ ఆఫ్ ఆప్టికల్ డివైజస్ అండ్ ఆర్టికల్ ఫైబర్ చేస్ట్ బయో సినానిక్' అనే అంశంపై ఫుల్‌టైమ్ పరిశోధనను డాక్టర్ సోనికా సింగ్, డాక్టర్ కులదీప్ చౌదరి పర్యవేక్షణలో చేశారన్నారు. అలాగే వివిధ దేశాలకు అంతర్జాతీయ, జాతీయ ప్రచురణలు సమర్పించి ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. ఆయనను కళాశాల కో-డైరెక్టర్ శైలుషా, కళాశాల ప్రిన్సిపల్ బాల సుబ్బమ్మ, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

ఘనంగా శ్రీవేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురం శ్రీవేణు గోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తిరుపతికి చెందిన 9 మంది వేద పండితులు ఉదయం నుంచి పూజాది కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం వేద మంత్రాల నడుమ జెసిబి సహాయంతో ధ్వజ ప్రతిష్టాపన పూజలు చేశారు. శ్రీలక్ష్మీ హోమం, వాస్తు హోమం, క్రతువులు జరిగాయి. మధ్యాహ్నం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్క భజన ఆకట్టుకుంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున పాఠశాల పులివెందుల వారి విద్యార్థులచే శాస్త్రీయ, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు చిట్టి, చందన వినోద్, స్కూల్ కరస్పాండెంట్ గీత, ప్రైమరీ ఇన్‌ఛార్జి మాధవి, పరిపాలన అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యం ప్రదర్శిస్తున్న చిన్నారులు

ముందుకు సాగని గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నాలుగు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు ముందుకు సాగడం లేదు. గత ఏడాది జీపీఎస్ విధానంలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. జేసిబి యంత్రాలతో పంట పొలాలను చదును చేశారు. అనంతరం పనులు నిలుపుదల చేశారు. మండల పరిధిలో భూసేకరణలో భాగంగా గుర్తులు ఏర్పాటు చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించారు. కొంతమంది రైతులకు నష్టపరిహారం అందలేదు. అలాంటి రైతుల వివరాలు సేకరించి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అనంతపురం, బూడిదపాడు, కుచ్చుపాప, అల్లాడుపల్లె, సోమాపురం, పిచ్చపాడు రెవెన్యూ గ్రామాల పరిధిలో 350 ఎకరాల వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కోసం ఉపయోగిస్తున్నారు. ఆంధ్ర,కర్ణాటక సరిహద్దులోని అనంతపురం జిల్లా కోడికొండ వద్ద హైదరాబాద్-బెంగళూరు 44వ జాతీయ రహదారి నుంచి చెన్నై-కళకత్తా హైవేపైకి నూతనంగా నాలుగు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకుంటున్నది. పాత రోడ్డు కాకుండా పూర్తిగా నూతన నాలుగు లైన్ల రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడుతుంది. అందుకోసం జిల్లాలో 125 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించేందుకు 1,100 హెక్టార్ల భూములను వినియోగించనుంది. 60 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కొన్ని ప్రాంతాల్లో పనులు కూడా పూర్తయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో పనులు ప్రారంభం కాలేదు. ఈ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మన జిల్లా నుంచి సులభంగా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలో పులివెందుల, కమలాపురం, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాలు గుండా ఈ రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేశారు. ప్రస్తుతం నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది మండల పరిధిలో రోడ్డు నిర్మించే ప్రాంతాల్లో బ్రిడ్జిల నిర్మాణానికి ఫిల్లర్లు వేసి సర్వే కూడా పూర్తి చేశారు. ఈ వేసవిలో రోడ్డు పనులు వేగవంతం చేస్తారని భావించినా.. ఏమాత్రం ముందుకు సాగడం లేదు. యర్రగుంట్ల నుంచి పోరుమామిళ్ల వరకు మెగా సంస్థ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

రోడ్డు నిర్మాణ పనుల్లో చదును చేసిన పంట పొలాలు

'సీమ' రిజర్వాయర్లను నీటితో నింపాలి

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాయలసీమలోని రిజర్వాయర్లను నీటితో నింపాలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పూర్తి సామర్థ్యం 44,000 క్యూసెక్కులుకాగా, ప్రస్తుతం 25,000 క్యూసెక్కుల నీటిని మాత్రమే వదులుతున్నారని తెలిపారు. ఈ ప్రకారమైతే రాయలసీమలోని గండికోట, బ్రహ్మసాగర్, మైలవరం, పైడిపాలెం, సిబిఆర్, పలు రాయల సీమలో ఉన్న రిజర్వాయర్లు నిండవని పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 44 వేల కూసెక్కుల నీటిని విడుదల చేయాలని తులసి రెడ్డి కోరారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వరప్రసాదిని అన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆధ్వర్యంలో గోదావరి నది మీద ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రికి సమీపాన నిర్మాణం జరుగుతోందన్నారు. కార్యాలయం ప్రాజెక్టుకు సమీపంలో రాజమండ్రిలో ఉండాలన్నారు. కానీ పదేళ్లయినా తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉందన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని రాజమండ్రికి తరలించేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ నుంచి నీరు రావడం లేదన్నారు. జల విద్యుత్ ఉత్పత్తి పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుడి కాలువ ద్వారా 29,800 క్యూసెక్కులు, తెలంగాణా ప్రభుత్వం ఎడమ కాలువ ద్వారా 37,540 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నట్లు వివరించారు. రోజుకు 6.25 టిఎంసిల నీరు దిగువకు పోతోందన్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం తగ్గుతోందన్నారు. ఆ నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు వాడితే ప్రయోజనం ఉంటుందని సూచించారు. రెండు రాష్ట్రాలు శ్రీశైలం జలవిద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపాలని కోరారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలన్నారు.

అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మందకృష్ణను సన్మానిస్తున్న జిల్లా ఎంఇఎఫ్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ కోసం మొక్కవోని దీక్షతో నిత్య కృషీవళుడు, అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని జిల్లా ఎంఇఎఫ్ అధ్యక్షులు పిచికె బాబు పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి కడప జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం ఎపి జెన్‌కో ఆర్‌టిపిపి ఎంఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.సాల్మన్, కడప జిల్లా ఎంఇఎఫ్ అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో కష్టాలు, అవమానాలు, జైలు జీవితాలు భరించి ఒక లక్ష్యంతో బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ సాధించిన మాదిగ ముద్దుబిడ్డ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ స్ఫూర్తి యావత్తు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయంలో బాగస్వాములైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

చిన్న గురవలూరులో ప్రజలతో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల దృష్టి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై పోలీస్ సిబ్బంది దృష్టి సారించారు. ఎన్నికల అనంతరం డివిజన్ పరిధిలో డీఎస్పీ స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు సిబ్బంది మార్పు జరిగింది. మైదుకూరు డిఎస్పీగా రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సిఐగా జె.శివశంకర్, చాపాడు ఎస్ఐగా చిన్న పెద్దయ్య కొత్తగా బాధ్యతలు చేపట్టారు. వీరు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకదృష్టి పెట్టారు. సిఐ, ఎస్ఐలు ప్రతిరోజు గ్రామాలకు వెళుతూ ప్రజలతో మమేకమైతున్నారు. ఘర్షణల వల్ల ఏర్పడే ఇబ్బందులపై అవగాహన కల్పిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ చెప్పాలని, ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మండల పరిధిలో చిన్న గురువలూరు, నక్కలదిన్నె, చిన్న వరదాయపల్లి, ఖాదర్‌పల్లె గ్రామాలపై పోలీసులు నిఘా పెట్టారు. శనివారం ప్రత్యేక పోలీస్ బలగాలతో ఆయా గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

వనిపెంట కెవికెకు జాతీయ ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - మైదుకూరు

నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ బనానా వారి 31వ స్థాపిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డును ప్రకటించిందని కెవికె సీనియర్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ బాలకృష్ణ ఆదివారం తెలిపారు. ఈ అవార్డు కెవికెకు అత్యంత ప్రతిష్టత్మకమైందని, ఇది రావడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఈ నెల 21న తమిళనాడు రాష్ట్రం తిరుచురాపల్లెలో జరగబోయే కార్యక్రమంలో అవార్డు అందుకోనున్నారు. ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్క శాస్త్రవేత్తకు, రైతు సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.

సిఐని సన్మానిస్తున్న మైనారిటీలు

సిఐ మోహన్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట సిఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.మోహన్‌ను ఆదివారం పలువురు ముస్లిం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జెండాల మహబూబ్‌బాషా, షరీఫ్, శమి, హబీబ్, సుల్తాన్, రహిమాన్, సాదిక్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, నంద్యాల సుబ్బయ్య, ఆది నారాయణరెడ్డి, చెముళ్ల పల్లె మాజీ సర్పంచ్ రెడ్యం వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన దళిత నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎస్ఐను సన్మానిస్తున్న ఇంజేటి నాగయ్య, నాయకులు

స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎస్పీ మహమ్మద్ రఫీని ఆదివారం పొద్దుటూరు ఎస్‌సి సెల్ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు ఇంజేటి నాగయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు ముత్యాల రాజు, బోనం రాజేంద్రప్రసాద్, మేకల అనిల్, పట్నం చిన్నోడు, కానాల మనోజ్, ఇంజేటి శ్రావణ్ కుమార్, ముత్యాల చరణ్ పాల్గొన్నారు.

మెనూను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని నగిరిగుట్టలో ఉన్న ఇంటిగ్రేటెడ్ బాలికల హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమస్యలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం మెనూ సరిగ్గా లేదని విద్యార్థులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. వసతి ఏర్పాట్లపైగానీ, క్వాలిటీ భోజనం అందించడంలోగానీ అలసత్వం వహిస్తే సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు బోధించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

వర్షం వస్తే వంకను తలపించే ఇమాంనగర్ (ఫైల్‌ఫొటో)

డ్రెయినేజీ మరమ్మతుల కోసం రూ.10 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ఇమాంనగర్ వీధిలో డ్రెయినేజీ కాలువలు మరమ్మతులు చేసేందుకు ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు నిధులు మంజూరయ్యాయని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. చిన్నపాటి వర్షం కురిసినా ఇమాంనగర్‌లో వర్షపు నీరు నిలిచి వంకను తలపిస్తుంది. ఈ సమస్యను షబ్బీర్ టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని అధికారులను కోరినట్లు షబ్బీర్ తెలిపారు. దీంతో బిటెక్ రవి ఆదేశాలు మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఇమాంనగర్ వీధిని పరిశీలించి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. జలజీవన్ కింద ప్రతి ఇంటికి కుళాయి ఇచ్చేందుకు కూడా అధికారులు ఇమాంనగర్ వీధిని పరిశీలించినట్లు పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చేసేందుకు డ్రెయినేజీ కాలువతోపాటు సిసి రోడ్డు వేస్తున్నట్లు షబ్బీర్ తెలిపారు.

డిఇఒ అనురాధ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న ఫజీల్‌ఖాన్

చిత్ర లేఖనంలో బాలుర పాఠశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

కడప నగరంలో ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం పోటీల్లో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థి ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్‌కుమార్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో కడప బాలోత్సవం-పిల్లల పండుగ కార్యక్రమంలో వేంపల్లెకు చెందిన బాలుర పాఠశాల విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. జూనియర్స్ విభాగంలో మహమ్మద్ ఫజిల్‌ఖాన్ అనే విద్యార్థి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొందినట్లు చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.

మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు కర్మలవారిపల్లెలో నివాసం ఉండే పల్లా వెంకట సుబ్బ మ్మ అనే వృద్ధురాలు మర ణించగా, ఆమె బంధువులు అంత్యక్రియలు నిర్వహిం చేందుకు రాక పోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావును ఆదివారం సంప్ర దించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ అన్నీతానై హిందు శ్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, సిఇఒ మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, బి.అశోక్, చంద్రశేఖర్, వల్లికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 79 / 2021,
I.A.No.607 / 2011 (Review Petition)
O.S.No.51/2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

Smt. Dr. V. Prameela Devi, aged about 63 years, Wife of Y. M. Ranga Reddy, Doctor, residing at Door No.14/2, Mydukur Road, Proddatur Town and Mandal, Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 607/2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A. S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 73 / 2021,
I.A.No.599 / 2011 (Review Petition)
O.S.No.43/2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

Tallam Subramanyam, aged about 73 years, Son of Subbaiah, Gold Business, Ammavarisala Street, Residing at Proddatur Town and Mandal, Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 599 / 2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A.S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 80 / 2021,
I.A.No. 608 / 2011 (Review Petition)
O.S.No. 52 / 2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

Y. Raja Sekhar Reddy, aged about 48 years, Son of Rama Muni Reddy, Business, Residing at Proddatur Town and Mandal, Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 608 / 2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A.S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 77 / 2021,
I.A.No. 603 / 2011 (Review Petition)
O.S.No. 48 / 2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

B. Kondaiah, aged about 46 years, Son of Dasthagiri, Driver, Residing at Proddatur Town Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 603 / 2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A.S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 75 / 2021,
I.A.No. 601 / 2011 (Review Petition)
O.S.No. 45 / 2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

Y. Lakshmi Devi, aged about 73 years, Wife of Y. Rama Muni Reddy, House Wife, Residing at Nehru Street, Proddatur Town Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 601 / 2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A.S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE PRODDATUR
I.A.No. 76 / 2021,
I.A.No. 602 / 2011 (Review Petition)
O.S.No. 47 / 2001

1. Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, Medical Profession, residing at H.No.3/107,T.B. Road, Proddatur Town, Kadapa District.
2. Amar Hospitals Limited, Rep. by its Chairman, Dr. M. Tyagaraja Reddy, aged about 71 years, son of M. Seshadri Reddy, residing at Vinayak Nagar, Kadapa City, Kadapa District.

......Petitioners/ (Petitioner in Review Petition)/ Defendants

Vs

Y. Rama Muni Reddy, aged about 83 years, Son of Y. G. Subba Reddy, Residing at Nehru Road, Proddatur Town and Mandal, Y.S.R. Kadapa District.

....Respondent/ Plaintiff

నోటీసు

పై దావాలో రాజశ్రీ కోర్టువారు 21-11-2019 నాడు I.A.No. 602 / 2011 రివ్యూ పిటిషన్‌ను డిఫాల్ట్ కింద డిస్మిస్ చేసియుండినారు. అట్టి పిటిషన్‌ను Restore చేయమని Restoration పిటిషన్ దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని పిటిషనరు పై పిటిషన్ దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ 4-09-2024న వాయిదా ఉన్నది. అట్టి పిటిషన్‌లో మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్నయెడల మీరు 4-09-2024న ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెల్పుకోవలసినది. లేనంతట మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 04-09-2024

" By Order of the Court"
A.S. VENKATARATHNAM
ADVOCATE , PRODDATUR,
KADAPA (D.T) - 9440771899